జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

బుధవారం | 23-10-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 137 పేజీలు: 4 వెల : రూ.7

## మాదకద్రవ్యాలు అరికట్టేందుకు
# పటిష్ట చర్యలు





### విశాఖపట్నం రేంజ్ డీఐజీ
## గోపీనాథ్ జట్టి

శ్రీకాకుళం, అక్టోబర్ 22 (వార్త): వార్షిక తనిఖీల్లో భాగంగా పోలాకి, నరసన్నపేట పోలీసు స్టేషన్లు, నరసన్నపేట సర్కిల్ కార్యాలయాన్ని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి తనిఖీ చేశారు. మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి పేర్కొన్నారు.

ఆయన ప్రతి పోలీస్ స్టేషన్లో పచ్చదనానికి ప్రతికగా మొక్కలు నాటారు. ఆయా పోలీస్ స్టేషను పరిసరాలు పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

పోలీస్ సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నిబద్ధత,క్రమశిక్షణతో ఉద్యోగ నిర్వహణ విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లు,సర్కిల్ కార్యాలయంలో రికార్డులు నిర్వహణ,సిబ్బంది విధులు పట్ల సంతృప్తిని వ్యక్తిపరిచి, పలు ముఖ్యమైన గ్రేవ్ కేసులు రికార్డ్ ఫైల్ క్షుణ్ణంగా పరిశీలించి పెండిగ్లో ఉన్న ప్రతి కేసును త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు.

రేంజ్ డీఐజీ వెంట జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర్ రెడ్డి, నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, పోలాకి ఎస్సై రంజిత్ కుమార్, సారవకోట ఎస్సై అనిల్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.









శ్రద్ధాంజలి

మంచితనానికి మారుపేరుగా నిలిచి,
అనుక్షణం కుటుంబ శ్రేయస్సు కోసం
పాటుపడిన మీరు భౌతికంగా
మమ్ములను విడిచి వెళ్ళినా.....
మీ గత స్మృతులు మా ముందు కదలాడుతున్నాయి.
మీరు లేని లోటు తీర్చలేనిది.
ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని
భగవంతుని ప్రార్ధిస్తూ...
బాధా తప్త హృదయాలతో....

శ్రీమతి సీర శాంతమ్మగారు
మరణం: 14-10-2024

కుమారులు - కోడళ్లు
కీ॥శే॥ సీర భీమారావు - మంజుల
సీర నాగేశ్వరరావు (రిటైర్ రైల్వే) - సరోజిని
సీర నాగభూషణరావు (అడ్వకేట్) - గీతారాణి
సీర ప్రసాద్ (వైస్ ఎంపీపీ) - శ్యామల
సీర షణ్ముఖరావు (స్కూల్ ఎం.డి.) - సంధ్యారాణి

కుమార్తెలు - అల్లుళ్ళు
వడిశ హేమలత - బాలకృష్ణ (అడ్వకేట్)
బూరగాన జయలక్ష్మి - రాఘవులు

మనుమలు : జగన్, సంజీవ్, జ్ఞానేశ్వరరావు, వినయ్‌కుమార్
మనుమరాళ్లు : భారతి, శిరీషా, మనీషా, వర్ష, రిషిత, ప్రణీత, భవాని, ప్రియదర్శని, పద్మజ

పెద్దకర్మ: తే 23-10-2024 దిన మందస మండలంలోని డిమిరియా గ్రామంలోని మా స్వగృహమునందు

## స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఐజీ గోపీనాథ్ జెట్టి

జలుమూరు అక్టోబర్ 22 (వార్త): పోలాకి పోలీస్ స్టేషన్‌ను విశాఖ రేంజ్ డిఐజీ గోపీనాథ్ జెట్టి ఆకస్మికంగా మంగళవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న పోలీస్ స్టేషన్ను గతంలో డీఐజీలు ఎవరు పరిశీలించలేదని తెలుసుకున్న తాను ఈ తనిఖీలు చేపట్టానని ఆయన తెలిపారు. ఈ క్రమంలో స్టేషన్లో క్రైమ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్రైమ్ రేట్ తగ్గించేందుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలన్నారు.




## కొర్లాంలో ఎక్స్‌ప్రెస్ బస్సులకు

# స్టాపేజీలు ఇవ్వండి

### ఆర్ఎంను కోరిన గణపతి మాస్టర్

సోంపేట, అక్టోబర్ 22 (వార్త): సోంపేట మండలంలో మూడో ప్రధాన వ్యాపార కేంద్రంగా ఉన్న కొర్లాం జంక్షన్‌లో అన్ని రకాల ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ సర్వీసులకు స్టాపేజీలు కల్పించాలని ఆర్టీసీ విశాఖపట్నం రీజినల్ మేనేజర్ అప్పలనాయుడుకు గ్రామానికి చెందిన సర్పంచ్ ప్రతినిధి, జాగృతి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాంబుడ్డి గణపతి మాస్టర్ మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కొర్లాం పరిధిలో ఉన్న చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ప్రధాన జంక్షన్ గా ఉందని, చాలా వరకు ఆర్టీసీ బస్సులు హైవే మీదుగా వెళుతుండటం వల్ల అటు శ్రీకాకుళం, పలాస, వైజాగ్ ఇటు ఇచ్ఛాపురం, బరంపురం, వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన దృష్టిలో పెట్టారు. ఈ జంక్షన్ పరిధిలో పాలవలస ,బేసి రామచంద్రపురం, పద్మనాభపురం, మాకన్నపురం, పొత్రఖండ తో పాటు పలు గిరిజన గ్రామాలు ప్రజలు ఆధారపడి ఉన్నారని, ప్రయాణీకులు అవసరాలను దృష్టిలో పెట్టుకొని హైవే మీదుగా వెళుతున్న ఎక్స్‌ప్రెస్ సర్వీస్‌లను గ్రామం లోపలు నుంచి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఆయన



కోరారు. దీనిపై రీజనల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి పలాస ఆర్టీసీ అధికారుల దృష్టికి తక్షణమే తీసుకెళ్లి న్యాయం చేస్తానని భరోసా ఇచ్చినట్లు గణపతి పేర్కొన్నారు

## కాపు సామాజిక వర్గ నేత ఎస్.కె.నాయుడు ఆకస్మిక మృతి

### పలువురి సంతాపం

శ్రీకాకుళం, అక్టోబర్ 22 (వార్త): తూర్పు కాపు సామాజిక వర్గ మాజీ ప్రధాన కార్యదర్శి, పాలిటెక్నిక్ కళాశాల రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ సిరిపురపు కన్నం నాయుడు (74) మంగళవారం ఉదయం స్వర్గస్తులైనారు. అనారోగ్యంతో గత కొంతకాలంగా మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన ఒక్కసారిగా అస్వస్థతతో ప్రాణం విడిచారు. సంతకవిటి మండలం బూరాడ పేట ఆయన స్వగ్రామమైనా, శ్రీకాకుళం నగరంలోని పీఎన్.కాలనీలో 30 ఏళ్లుగా నివాసముంటున్నారు. టీటీడీ ధార్మిక పరిషత్ జిల్లా అధ్యక్షునిగా, తూర్పు కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా, గౌరవ సలహాదారుగా ఆయన పనిచేశారు. సినీ రచయితగా, జర్నలిస్టుగా కూడా గతంలో పనిచేశారు. కాపు



మిత్ర మాస పత్రికలో గత ఐదేళ్లుగా సణుగుడు శీర్షిక పేరిట కాలమ్స్ రాస్తున్నారు. ఆయనకు భార్య సీతా లక్ష్మి, కుమార్తె అను, కుమారుడు అజయ్ ఉన్నారు. అల్లుడు, కోడలు సహా కుటుంబంలోని వారంతా సాఫ్ట్ వేర్ ఉద్యోగులు. అతనికి ముగ్గురు మనుమరాళ్ళు, ఒక మనవడు ఉన్నారు. కొడుకు చెన్నై, కుమార్తె అమెరికాలో స్థిరపడ్డారు. ఆయనది పెద్ద కుటుంబం. నాయుడు మరణవార్తతో జిల్లా వ్యాప్తంగా బంధువులు, మిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. నాయుడు అంత్యక్రియలు అమెరికా నుంచి కుమార్తె వచ్చిన తర్వాత బుధవారం సంతకవిటి బూరాడ పేట గ్రామంలో జరగనున్నాయి. ఆయన పార్థివ దేహాన్ని బుధవారం ఉదయం వరకూ పీఎన్ కాలనీలో చివరి చూపు కోసం ఉంచనున్నారు. ఎస్.కె.నాయుడు మరణ వార్త తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని మాజీ మంత్రి, చీపురుపల్లి ఎమ్మెల్యే కళా వెంకట్రావు పేర్కొన్నారు. తూర్పు కాపు ఐక్యతకు నాయుడు చేసిన కృషి మరువలేనిదని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స తెలిపారు. మాజీ డిసిసిబి ఛైర్మన్ సిరిపురపు వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యేలు మీసాల నీలకంఠం, గొర్లె కిరణ్, ఇంకా డోల జగన్, ఎంవి.పద్మావతి, సురంగి మోహనరావు, కోళ్ళ అప్పలనాయుడు తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# మానసిక ప్రశాంతత అవసరం

### రాజయోగి బికె మంజునాథ్

మెలియాపుట్టి అక్టోబర్ 22 (వార్త): నేటి సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత అవసరమని ఆధ్యాత్మిక సాధకులు రాజయోగి బికె మంజునాథ్ అన్నారు. చాపర త్రిలోక్ భవన్ లో పలు రాజయోగిని బికె సుధ నేతృత్వంలో మంగళవారం నాడు జరిగిన కార్యక్రమంలో మానసిక ఆందోళన చెందకుండా స్వస్థి పలికే విధంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రజలు ప్రతి ఒక్కరికి మానసిక ప్రశాంతత కల్పించే దశగా ఓంశాంతి తమవంతు ప్రయత్నం చేస్తుందని అనేక అంశాలను తెలియపరిచారు. మంగళవారం నాడు జరిగిన కార్యక్రమంలో రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులకు సైతం మానసిక ప్రశాంతత అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బి కే మంజునాథ్ తోపాటు రాజకీయ నాయకులు, మాజీ మండల అధ్యక్షులు సలాన మోహనరావు, నంబాల వెంకటరావు, పోలునాయుడు, పరమేశ్వర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, ప్రజలు, యువకులు, రాజయోగినిలు తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలతో స్వచ్ఛమైన ఆక్సిజన్: ఎంఈవో



జలుమూరు అక్టోబర్ 22 (వార్త): నరసన్నపేట మండలంలోని లోకల్ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి-2 దాలినాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పచ్చని మొక్కల వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ మనకి వస్తుందన్నారు. తద్వారా మనమంతా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. అందుకు ప్రతి ఒక్కరు తమ ఖాళీ స్థలాలలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలసిన పాతపట్నం ఎమ్మెల్యే ఎంజీఆర్ నిధులను పెంచి అభివృద్ధికి సహకరించాలని వినతి



పాతపట్నం, అక్టోబర్ 22(వార్త): అత్యంత వెనుకబడిన పాతపట్నం నియోజకవర్గంకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ను పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు కలిసి విన్నవించారు. ఇటీవల ప్రభుత్వం మంజూరు చేసిన ఎంజీఎన్ఆర్ ఈజియస్ నిధులు సరిపోవడం లేదని అదనంగా మరి కొన్ని నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరగా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ప్రతి ఇంటికి ఇంకుడుగుంత నిర్మాణం తప్పనిసరి

### మండల ప్రత్యేకాధికారి మధుబాబు



మెలియాపుట్టి అక్టోబర్ 22 (వార్త): ప్రభుత్వ నిబంధనలకు అనుసరించి ఇంటింటికి ప్రతి ఒక్కరూ ఇంకుడుగుంత నిర్మాణం చేపట్టవలసిన ఆవశ్యకత ఉందని మండల ప్రత్యేక అధికారి లింగాల వెంకట మధుబాబు అన్నారు. మండల కేంద్రంలో గల స్థానిక వెలుగు కార్యాలయంలో మంగళవారం నాడు ఉపాధి హామీ పథకం సిబ్బందితో జరిగిన సమీక్షలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 1500 ఇంకుడుగుంతల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. నీటిని ఇంకింపజేసేందుకు ఉపాధిహామీ ద్వారా ఈ గుంతలను నిర్మించాలన్నారు. అలాగే మండలంలో చెత్తసంపద కేంద్రాల నిర్మాణాలు సైతం చేపట్టాలన్నారు. ఇంకా అన్ని కంశాలపై మాట్లాడారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రత్యేక అధికారితో పాటు ఎంపీడీవో నరసింహ ప్రసాద్, పండా ఏపీఓ రవి, ఈసి ఆదినారాయణ రెడ్డి, సిబ్బంది తదితరులున్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జలుమూరు, అక్టోబర్ 22 (వార్త): ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విశాఖ రేంజ్ డిఐజీ గోపీనాథ్ జెట్టి తెలిపారు. మంగళవారం నరసన్నపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ను ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా పెరుగుతున్నాయని వీటి పట్ల ప్రజలు అవగాహన తెచ్చుకోవాలని ఆయన సూచించారు. సెల్ ద్వారా ఎటువంటి సమాచారాలు వచ్చిన ఓటీపీ నెంబర్ అడిగిన ఎవరు ఇవ్వరాదన్నారు.




## విజ్ఞాన భాండాగారం విశాలాంధ్ర

### - టూ టౌన్ సిఐ ఉమామహేశ్వరరావు





శ్రీకాకుళం, అక్టోబర్ 22 (వార్త): శాస్త్ర, సాంకేతిక, చరిత్ర, సాహిత్య పుస్తకాలను అందుబాటులో ఉన్న విజ్ఞాన భాండాగారాలు విశాలాంధ్ర పుస్తకాలయాలని శ్రీకాకుళం టూ టౌన్ సిఐ జి.మహేశ్వరావు అన్నారు. స్థానిక బాపూజీ కళామందిరం వద్ద విశాలాంధ్ర సంచార పుస్తకాలయం (వ్యాన్)ను మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎన్నో పుస్తకాలను తక్కువ ధరకే అందుబాటులో ఉంచి విశాలాంధ్ర పుస్తకాలయాలు ప్రజలకు చేరువవుతున్నాయని అన్నారు. నేటి కాలంలో ఇంటర్నెట్ కు అలవాటు పడ్డ యువత పుస్తకాలు చదివేందుకు మక్కువ చూపడం లేదని, పుస్తకాలు చదివితే జ్ఞానం, విజ్ఞానంతో పాటు మనసు ప్రశాంతత లభిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలతో నేస్తం చేస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. స్నేహితులకు ఇచ్చే బహుమతుల్లో పుస్తకాలు ను బహుమతిగా ఇస్తే ఎంతో మంచిదని, పుస్తకాలు మంచి నేస్తాలని అన్నారు. విశాలాంధ్ర బుక్స్ వ్యాను ఎన్నో పుస్తకాలతో మన ముందుకే, మన ప్రాంతంలోనే అందుబాటులో ఉంటుందని దీన్ని సందర్శించి మంచి పుస్తకాలు కొనుగోలు చేసి జ్ఞానంతో పాటు మానసిక ప్రశాంతతను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర బుక్ షాప్ మేనేజర్ రవికుమార్, బుక్ హౌస్ వ్యాన్ ఇంచార్జ్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## లింబుగాంలో ఘనంగా 'పల్లె పండుగ'

మందస, అక్టోబరు, 22(వార్త): మందస మండలంలోని అంబుగాం పంచాయతీ లింబుగాం గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం ఘనంగా జరిగింది. పలాస నియోజకవర్గం శాసన సభ్యురాలు గౌతు శిరీష ఆదేశాల మేరకు సీసీరోడ్లకు శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైకాపా పాలనలో నిర్వీర్యమైన పంచాయితీ వ్యవస్థకు పూర్వ వైభవం తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి పదంలో నడిపేందుకు పల్లె పండుగ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత సర్వ నాశనమైన వ్యవస్థలను గాడిలో పెడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల శ్రేయస్సుకు సీఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అవుతూ అభివృద్ధి పనుల్లో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు కార్యకర్తలు, మహిళలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి

శ్రీకాకుళం, అక్టోబరు 22 (వార్త): సైబర్ నేరాలు పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి అన్నారు. ఈ సందర్భంగా రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన జిల్లా ప్రజలకు కొన్ని సూచనలు జాగ్రత్తలు జారీ చేశారు. సైబర్ మోసగాళ్లు ఒక పార్సిల్ అక్రమ పదార్థాలు, వస్తువులతో ఆర్డర్ పెట్టుబడిందని, చెల్లింపు చేయాలని డిమాండ్ చేస్తారని, అలాంటి ఫోన్ కాల్స్ రెస్పాండ్ కాకుండా ఆయా నెంబర్ల పై రిపోర్ట్ చేయాలన్నారు. తప్పుడు పోలీస్ అధికారులు డిజిటల్ అరెస్ట్ లేదా ఆన్లైన్ విచారణ పేరుతో బెదిరిస్తారని, వాస్తవానికి పోలీసులు డిజిటల్ అరెస్టులు లేదా ఆన్లైన్ విచారణలు నిర్వహించరు అనే విషయాన్ని గుర్తించాలన్నారు. మీ బంధువును అరెస్టు చేస్తారని చెప్పి డబ్బు చెల్లించమని డిమాండ్ చేస్తారని చర్య తీసుకునే ముందు మీ బంధువులతో మాట్లాడి ధ్రువీకరించుకోవాలని సూచించారు. సోషల్ మీడియాలో పెట్టుబడులపై ఎక్కువ లాభాలు వస్తాయని ప్రకటనలు ఉంటాయని, వాస్తవానికి అధిక లాభాల పథకాలు సాధారణంగా జరేగే మోసాలు అని, మోసగాళ్లు సులభమైన పనులకు పెద్ద మొత్తంలో డబ్బు ఇస్తామని చెప్పి,ఆపై పెట్టుబడిని అడుగుతారని, వాస్తవానికి సులభంగా డబ్బు సంపాదించేవి కూడ మోసాలు అని గుర్తించాలన్నారు. తప్పుడు అధికారి పెద్ద మొత్తంలో లావాదేవీలు జరిగిన క్రెడిట్ కార్డు గురించి ధృవీకరిస్తారని, మీ బ్యాంకులో తనిఖీ చేసుకోవాలన్నారు. వారు పొరపాటున డబ్బు అకౌంట్లో బదిలీ జరిగిందని చెప్పి మీ వద్ద నుండి డబ్బు తీసుకోవాలని ప్రయత్నిస్తారని, అలాంటి సమయంలో మీ బ్యాంకు లో లావాదేవీలను ధృవీకరించు కోవాలన్నారు. సైబర్ మోసం నివేదికకు డయల్ చేయండి - సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 సంప్రదించాలని, సైబర్ క్రైమ్ జరిగిన కొద్దీ గంటల్లో సైబర్ క్రైం నెంబర్ 1930కి రిపోర్ట్ చేస్తే తప్పక న్యాయం జరుగుతుందని అన్నారు. నేషనల్ కస్టమర్ హెల్ప్ లైన్ (1800-11-4000) సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ (cybercrime.gov.in)లో నమోదు చేయాలన్నారు.




## మన ఆరోగ్యం మన చేతిలో....

### ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ చిలుకు లక్ష్మీ కాంత్



శ్రీకాకుళం, అక్టోబర్ 22 (వార్త): సంపూర్ణ ఆరోగ్యం నిత్య యోగ సాధన ద్వారా, ప్రకృతి వైద్యం ద్వారా సాధ్యమవుతుంది అని ప్రముఖ ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ చిలుకు లక్ష్మీకాంత్ అన్నారు. మంగళవారం శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వైద్య అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కొత్త వ్యాధులు ప్రబలుతూ నిండు జీవితాలను నాశనం చేస్తున్నాయని అన్నారు.. ప్రకృతి వైద్యం ద్వారా అన్ని రకాల వ్యాధులు నయం అవుతాయి అన్నారు. నేచురోపతి అనేది ఔసద రహిత వైద్య విధానం అన్నారు. ప్రతీ ఒక్కరూ జీవన శైలి నుండి విషపూరిత పదార్ధాలను తొలగించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చు అని అన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సాంప్రదాయ ఔసదానికి ప్రకృతి వైద్యానికి అగ్ర తాంబూలం ఇవ్వటం వల్ల అనేక రుగ్మతలు తొలగుతున్నాయని అన్నారు. ప్రాచీన సంప్రదాయ వైద్యం నేటి తరానికి ఎంతో అవసరం అన్నారు.. అల్లోపతి వైద్య విధానం వల్ల అనేక ప్రమాదాలు కోరి తెచ్చుకుంటామని వీటి జోలికి వెళ్లకుండా ప్రతీ ఒక్కరూ ప్రకృతి వైద్య విధానం లోకి వెళ్లాలని సూచించారు... శారీరిక మానసిక ఆరోగ్యం కొరకు ప్రతీ ఒక్కరూ యోగసాధన లోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరోగ్యం.. ఆనందం... ఆధ్యాత్మికం పొందటానికి ప్రకృతి వైద్య విధానం, యోగ సాధన ఎంతగానో దోహద పడుతుంది అని అన్నారు. ఈ అవగాహన సదస్సులో వాకర్స్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధులు జి.ఇందిరాప్రసాద్, పీజీ గుప్తా, శాసపు జోగినాయుడు, బివి.రవిశంకర్, బి.దేవీప్రసాద్ స్టార్ వాకర్స్ క్లబ్ ప్రతినిధులు జి.లక్ష్మీ, జి.వాసుదేవ రావు, సుగంధం సంజీవరావు, గుడ్ల జగ్గారావు, పొట్నూరు నాగేశ్వర రావు, ఎం. మల్లిబాబు, డాక్టర్ ఎం.వాసుదేవ్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె సూర్య చంద్రరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సులో శ్రీకాకుళం నగరంలో ఉన్న నడక సంఘాల నేతలు సభ్యులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన ట్రైనీ డీఎస్పీ



శ్రీకాకుళం, అక్టోబర్ 22 (వార్త): అమర వీరుల స్మారక ఉత్సవాలు కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజు అమర వీరుడు పి.కృష్ణ మూర్తి కుటుంబాన్ని జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ డీఎస్పీ ప్రసాద్‌రావు పరామర్శించారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ శ్రీ కె.వి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ గారు ఆదేశాల మేరకు పోలీసు కానిస్టేబుల్ పి. కృష్ణా మూర్తి సతీమణి శ్యామల, వారి కుటుంబ సభ్యులను మంగళవారం ఉదయం శ్రీకాకుళంలో పట్టణంలో ఆమె నివాస గృహంలో జిల్లా పోలీసు ట్రైనింగ్ సెంటర్ డీఎస్పీ ప్రసాద్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కష్టమూర్తి సతీమణి శ్యామలకి జ్ఞాపిక అందించి ఎటువంటి సమస్య ఉన్న నిర్భయంగా జిల్లా ఎస్పీ గారికి తెలియపరచాలని అన్ని విధాలుగా జిల్లా పోలీస్ శాఖ మీకు మీ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. పి.కృష్ణమూర్తి స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా సంతకవిటి మండలం వాల్తేర్ గ్రామం. 1988 సంవత్సరంలో పోలీసు కానిస్టేబుల్‌గా ఉద్యోగంలో చేరి జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో పని చేస్తూ నక్సలైట్ల కార్యకలాపాలు సమాచార సేకరణలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. కృష్ణమూర్తిని మట్టుపెట్టాలని క్రమంలో ఆయన మందస పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న సమయంలో 2000 సం.లో మాటు వేసి హరిపురం జంక్షన్ వద్ద కృష్ణమూర్తిపై తుపాకులతో దాడి చేయగా ఆ దాడిలో కృష్ణమూర్తి నక్సలైట్లు చేతిలో మరణించారు.

# జిల్లా వ్యాప్తంగా ఓపెన్ హౌస్




## శ్రీకాకుళం

శ్రీకాకుళం, అక్టోబర్ 22 (వార్త): పోలీస్ అమరవీరుల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాలు మేరకు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు పోలీసులు నిర్వహించారు. ఈ మేరకు శ్రీకాకుళం టూ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ ఉమా మహేశ్వరరావు, శ్రీకాకుళం రూరల్ సీఐ పైడిపు నాయడు, శ్రీకాకుళం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ హరి కృష్ణ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం ద్వారా పోలీస్ విధి నిర్వహణలో అమరులైన పోలీసుల యొక్క త్యాగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నిర్వహించే విధులు పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పోలీస్ జాగిలాలు పని తీరు, నేరస్తులు, పేలుడు పదార్థాలు ఏ విధంగా గుర్తిస్తాయని విషయాన్ని తెలిపారు. పోలీస్ స్టేషన్ భౌగోళిక స్వరూపం, వైర్లెస్ సెట్, కేసు డైరీలు, నిత్యం వాడే పరికరాలు, ముద్దాయి లాక్ అప్ గది, ప్రాపర్టీ గది, తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ నెల 31వ తేది వరకు పోలీసు అమరవీరుల వారోత్సవాలు జిల్లావ్యాప్తంగా జరుగునున్నాయని తెలిపారు. ఈ ఓపెన్ హౌస్ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా ప్రతి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు నిర్వహించడం జరిగింది.



















జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## రాష్ట్రస్థాయి పోటీలకు డొంకూరు విద్యార్థిని

**ఇచ్ఛాపురం, అక్టోబర్ 22(వార్త):** రాష్ట్రస్థాయి అండర్-19 అథ్లెటిక్స్ స్కూల్ గేమ్స్‌కు డొంకూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని డి.యోగేశ్వరి ఎంపికయ్యారు. ఇటీవల శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల వేదికగా జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఈమె హై జంప్ బాలికల విభాగంలో మొదటి స్థానం సాధించింది. దీంతో కర్నూలులో ఈ నెల 25 నుంచి 26 వరకు జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొననున్నారు. విద్యార్థినిని హెచ్ఎం జె.సరోజిని, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్, గ్రామస్తులు అభినందించారు.





# సభ్యత్వంలో తొలిస్థానంలో నిలవాలి

**టీడీపీ శ్రేణులకు**
**ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పిలుపు**

**పోలాకి, అక్టోబర్ 22(వార్త):** టీడీపీ సభ్యత్వ నమోదులో నరసన్నపేట నియోజకవర్గం రాష్ట్రంలోనే తొలిస్థానంలో నిలవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈదులవలసలోని జీఎన్ఆర్ కల్యాణ మండపంలో మంగళవారం జరిగిన సభ్యత్వ నమోదు శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈనెల 26 నుంచి పార్టీ సభ్యత్వం ప్రారంభిస్తారని, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా అత్యంత సులభంగా చేసుకోవచ్చుని, ప్రతీ క్లస్టర్ ఇన్‌చార్జి, యూనిట్ ఇన్‌చార్జి, ముఖ్య నాయకులు బాధ్యతగా తీసుకొని గ్రామాల్లో సభ్య త్వ నమోదు చురుకుగా చేయాలని కోరారు. రూ.100లు చెల్లించి, సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు రూ.5 లక్షల బీమా వర్తిస్తుందన్నారు.

కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్ చార్జిలు, ముఖ్య నాయకులు, ట్రైనింగ్ కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్యాలవానిపేటలో ఉచిత వైద్య శిబిరం

**నరసన్నపేట, అక్టోబర్ 22(వార్త):** నరసన్నపేట మండలం దూకులపాడు పంచాయతీ తండ్యాలవాని పేటలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన్నట్లు సర్పంచ్ అల్లు అసిరినాయుడు తెలిపారు. వాతావరణ మార్పులతో పలువురు జ్వరాలు బారిన పడడంతో ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. 150 మందికి పరీక్షలు నిర్వహించగా, 20 మందిని ఆస్ప త్రికి రిఫర్ చేశారని తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు కంటి పరీక్షలు

**జలుమూరు, అక్టోబర్ 22(వార్త):** లింగాలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించామని డా.వి.బి.జి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నప్పటి నుంచి కళ్లపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కోరారు. తీసుకునే ఆహారంలో ఎక్కువగా ఏ విటమిన్ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# పాఠశాలల్లో బోధన మెరుగుపడాలి

**నరసన్నపేట, అక్టోబర్ 22(వార్త):** ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యా బోధన మరింత మెరుగుపడాలని ఎంఈవో పేడాడ దాలినాయుడు తెలిపారు. మంగళవారం ఆయన నరసన్నపేట మండలం లుకలాం ప్రాథ మిక ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల పాఠ్యాంశాలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక స్థాయి నుంచి మంచి బోధనతో ఫలితాలను సాధించాలన్నారు. ఉపాధ్యాయుడు రమణయ్యకు సూచనలు, సలహాలను అందజేశారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.





## కొండచాకరాపల్లిలో శ్మశానవాటిక ఏర్పాటు

**వంగర, అక్టోబర్ 22(వార్త):** కొండచాకరాపల్లి గ్రామంలో స్వచ్ఛందంగా శ్మశానవాటికను ఏర్పాటు చేస్తున్నట్లు బెవర భాస్కరరావు తెలిపారు. మంగళవారం ఆయన పొక్లైనర్‌తో శ్మశానవాటిక స్థలాన్ని బాగు చేయించారు. ఆ స్థలంలో ఉన్న తుప్పలు, పిచ్చి మొక్కలు తదితరాలను తొలగించారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## వసతిగృహాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి



**జలుమూరు, అక్టోబర్ 22(వార్త):** శ్రీముఖలింగంలోని బాలుర సంక్షేమ వసతి గృహాన్ని మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. స్థానిక వసతిగృహంలోని మౌలిక వసతులను పరిశీలించారు. భోజన వసతిలో రాజీ పడవద్దని సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో అప్పలనాయుడు, సిబ్బంది ఉన్నారు.


## ఆధార్ సేవా కేంద్రాలను వినియోగించుకోండి



**నరసన్నపేట, అక్టోబర్ 22(వార్త):** ఈ నెల 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆధార్ సేవా కేంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో బొడ్డేపల్లి మధుసూదనరావు కోరారు. మంగళవారం ఆయన నరసన్నపేట, కంబకాయ, తెలగవలస, మడపాం తదితర సచివాలయాల్లో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలను పరిశీలించారు. మార్పులు, చేర్పులతో పాటు కొత్తగా నమోదు చేసుకునే వారు ఈ కేంద్రాల వద్దకు వెళ్లి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆయా కార్యాలయాల సిబ్బంది ఉన్నారు.

## ఎరువుల వాడకంపై అవగాహన

**ఇచ్ఛాపురం, అక్టోబర్ 22(వార్త):** ఎరువుల వాడకంలో మెళకువలు నేర్చుకోవాలని వ్యవసాయ అధికారి భార్గవి రైతులకు సూచించారు. బాలకృష్ణాపురం, ముచ్చింద్ర గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఎరువుల వాడకం, చీడపీడల నివారణ, మొదలైన విషయాలు గూర్చి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.



## ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

**నరసన్నపేట, అక్టోబర్ 22(వార్త):** జమ్ము గ్రామంలోని జగనన్న కాలనీల లబ్ధిదారులతో మంగళవారం జడ్పీ సీఈఓ శ్రీధర్ రాజు సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లను వేగవంతం చేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలు గడువులోగా పూర్తి చేయకపోతే, స్థలాలను స్వాధీనం చేసుకుని వేరే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.





## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

**జలుమూరు, అక్టోబర్ 22(వార్త):** తమ్మయ్యపేట గ్రామంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు హెల్త్ సూపర్‌వైజర్ చిన్న రాజులు తెలిపారు. శిబిరానికి విచ్చేసిన స్థానికులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశామన్నారు. గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తే అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగనవాడీలు పాల్గొన్నారు.

## మెనూ పాటించండి



**జలుమూరు, అక్టోబర్ 22(వార్త):** మధ్యాహ్న భోజన పథకంలో మెనూ అమలు చేయాలని ఎంఈవో బమ్మిడి మాధవరావు తెలిపారు. మంగళవారం ఆయన కూర్మనాథపురం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెనూ తప్పనిసరిగా అమలు జరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. వంట ఏజెన్సీ సభ్యులు వేడిగా ఉన్న ఆహారాన్ని మాత్రమే విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు.

## వరిలో సుడిదోమ నివారణకు చర్యలు



**నరసన్నపేట, అక్టోబర్ 22(వార్త):** వరి సాగులో సుడిదోమ వ్యాపిస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని వ్యవసాయశాఖ అధికారిణి సునీత తెలిపారు. మంగళవారం ఆమె బొరిగివలస రైతు సేవ కేంద్రంలో రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తప్పనిసరిగా వరి పంటలో కాలిబాటలు తీసుకోవాలని సూచించారు. సుడిదోమ ఉధృతిని గుర్తించి క్రిమి సంహారక మందులను వాడాలని సూచించారు.

## రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన

**పోలాకి, అక్టోబర్ 22(వార్త):** అంపలాం పంచాయతీ రాజారాంపురంలో రహదారుల నిర్మాణానికి జడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ నిధులు రూ.3లక్షలతో రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. రూ.లక్షతో బోరు నిర్మాణం కూడా చేపడతామన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.



# పనులిట్లా.. ప్రారంభమెట్లా..!

**పనులు పూర్తి కాకుండానే భామిని ఏకలవ్య పాఠశాల ప్రారంభం**

**మూడు రోజుల్లో తరగతులు నిర్వహిస్తామన్న సిబ్బంది**

**అధికారులు స్పందించాలని స్థానికుల వినతి**

(భామిని)

భామినిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ (ఈఎంఆర్ఎస్) భవనాలు పూర్తికాకపోయినా సోమవారం ప్రారంభోత్సవ పూజలు నిర్వహించడంతో పలువురు అవాక్కయ్యారు. స్కూల్ బోధనా సిబ్బంది రహస్యంగా వచ్చి పూజలు నిర్వహించి, మరో మూడు రోజుల్లో తరగతులు ప్రారంబిస్తామని చెప్పడం విశేషం. ఈ ఏడాది సెప్టెంబర్ 10న సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి యశ్వంత్‌కుమార్ రెడ్డి పది రోజుల్లో భామిని ఏకలవ్య భవనాలు ప్రారంభించి తరగతులు నిర్వహిస్తామని ప్రకటించారు. పాలకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పడాల భూదేవి అసంపూర్తి భవనాలను సందర్శించి, ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లినా పనులు జోరందుకోలేదు. ఇదిలా ఉంటే పాఠశాలలోని విద్యార్థినులకు కొత్తూరు అద్దె భవనంలో, విద్యార్థులకు సీతంపేట మండలం మల్లి గురుకుల పాఠశాలలో తరగతులు నిర్వహిస్తున్నారు.



**నత్తనడకన నిర్మాణాలు..**

ఈఎంఆర్ఎస్ భవనాలను 12 ఎకరాల విస్తీర్ణంలో సుమారు రూ.12 కోట్ల వ్యయంతో ఏడేళ్ల కిందట ప్రారంభించారు. అప్పటి నుంచి నత్తనడకన జరుగుతున్న నిర్మాణాలను పలుమార్లు కలెక్టర్లు, ఐటీడీఏ పీవోలు పరిశీలించి, హెచ్చరికలు జారీచేసినా పనుల్లో ప్రగతి కనిపించలేదు. ప్రస్తుతానికి పాఠశాల భవనం మాత్రమే పూర్తి కావొచ్చినా.. మరుగుదొడ్లు, విద్యుత్ పనులు జరుగుతున్నాయి. బాలికల డార్మెటరీ, కిచెన్ భవనాలు అసంపూర్తిగా ఇసుక దిబ్బల మధ్య వెక్కిరిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో గృహప్రవేశ పూజలు చేపట్టడం విస్మయం కలిగిస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అసంపూర్తి భవనాలను వేగవంతం చేయాలని పలువురు కోరుతున్నారు.



# బొరిగివలసలో పొలం పిలుస్తోంది

**నరసన్నపేట, అక్టోబర్ 22(వార్త):** నరసన్నపేట మండలంలోని బొరిగివలసలో మంగళవారం మండల అగ్రికల్చరల్ ఆఫీసర్ సునీత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం హెడ్ భాగ్యలక్ష్మి, సైంటిస్ట్ అనూష, ఏడీఏ రవీంద్ర భారతి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ సాగులో రైతులకు నూతన పద్ధతులపై అవగాహన కల్పించామన్నారు. వరి సాగులో లాభసాటి ఆదాయం పొందాలంటే తప్పక సూచనలు పాటించాలని కోరారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



# రేషన్ సరుకులు సక్రమంగా అందించాలి





**వంగర, అక్టోబర్ 22(వార్త):** రేషన్ కార్డు లబ్ధిదారులకు సక్రమంగా సరుకులు అందించాలని రేషన్‌డిపోల డీలర్స్, ఎండీయూ ఆపరేటర్లకు తహసీల్దార్ ధర్మరాజు ఆదేశించారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో వారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్స్, ఎండీయూ ఆపరేటర్లు ప్రతి నెలా జరిగే సమావేశానికి హాజరుకావాలని సూచించారు. ఏ ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని కోరారు. రేషన్ డిపోల వద్ద పక్కాగా బోర్డులు ఉండాలని, సరుకుల కొలతల్లో తేడా లేకుండా రేషన్ కార్డు లబ్ధిదారులకు అందించాలని చెప్పారు. ప్రతి ఇంటికీ ఎండీయూ ఆపరేటర్లు వాహనాల ద్వారా పక్కాగా సరుకులు అందించాలని, ఎక్కడో ఒక దగ్గర ఉండి లబ్ధిదారులకు ఇబ్బందులు కల్పిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్స్ ప్రతినెలా ప్రభుత్వ నిబంధనల మేరకు పక్కాగా సరుకులు మిగులు, తగులు వంటివి తెలియజేయాలని ఆదేశించారు. మండలంలో రేషన్ షాపు డీలర్ల ఖాళీలను త్వరలోనే భర్తీ చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఎస్ డీటీ పిన్నింటి రామారావు, ఆర్ఐ, డీలర్స్ పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

## శ్రీకాకుళం

# ఇద్దరు మైనర్లపై అత్యాచారం
# నిందితులను శిక్షించాలి



పలాస, అక్టోబర్ 22 (వార్త): మైనర్ బాలికలపై అత్యాచారం బర్తడే పార్టీ అని అబద్ధం చెప్పి ముగ్గురు యువకులు ఇద్దరు మైనర్లు అయిన అక్కాచెల్లెళ్లపై అత్యాచారం చేశారు. పలాస మున్సిపాలిటీ పరిధిలో సూది కొండకు సంబంధించిన ముగ్గురు యువకులు ఎండిఓ ఆఫీస్ ప్రక్కన జీవిస్తున్నటువంటి ఇద్దరు మైనర్ బాలికలపై 19వ తేదీ శనివారం పాడు పడ్డ కాలనీలలో తీసుకెళ్లి అత్యాచారం చేశారు. ఈ సంఘటనపై నిజ నిర్ధారణ కోసం బాధిత కుటుంబ సభ్యులతో పౌర హక్కుల సంఘం దేశభక్తి ప్రజాతంత్ర ఉద్యమం సంఘాలు మాట్లాడడం జరిగింది. బాధిత అమ్మాయిల కుటుంబం నిరుపేద కుటుంబం తండ్రి 2015లో చనిపోయారు తల్లి ఇద్దరు కూతుర్లతో టీ స్టాల్ మెయింటెన్ చేస్తూ జీవిస్తున్నారు. వీళ్ళ జీవనాధారం దీనిపైన చదువులు కూడా ఆధారపడి జీవిస్తున్న కుటుంబం ఇద్దరిలో ఒక మైనర్ బాలిక తనకన్నా సీనియర్ అయిన సాయి అబ్బాయితో పరిచయం ఉంది. వీళ్ళ కుటుంబ సభ్యులు అందరితోనూ ఆ అబ్బాయికి మంచి స్నేహమే ఉన్నది ఆ అబ్బాయి నా బర్తడే ఉంది. పార్టీకి ఆహ్వానిస్తే బర్తడే మొన్న జరిగిపోయింది కదా అని బాధితుల తల్లి చెప్పగా ఈరోజు నా క్లాస్మేట్స్ అమ్మాయిలు అందరికీ పార్టీ ఇస్తున్నాను ఆంటీ అని చెప్పి తీసుకువెళ్లాడు. కొంత దూరం పోయాక మిగతా ఇద్దరు ఈ కుర్రోడుతో జాయిన్ అయ్యారు వాళ్లు అనుకునే ప్రదేశానికి చేరేక కూల్ డ్రింక్స్ ఆఫర్ చేశారు. కూల్ డ్రింక్ సేవించిన కొద్ది నిమిషాలకే ఇద్దరు అమ్మాయిలు మత్తు లోకి జారుకున్నారు. వెంటనే ఈ ముగ్గురు బాలికలపై అత్యాచారానికి పాల్పడ్డారు. రెండవ అమ్మాయి కొంత సమయం పోయాక మత్తు నుంచి చేరుకున్న తరువాత కేకలు వేయడంతో చుట్టుపక్కల వాన్ని అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నేడు దేశంలోనూ రాష్ట్రంలోనూ అన్ని ప్రాంతాలలో స్త్రీలపై అనేక రకాలైన దాడులు మరింత పెరుగుతున్నది వాస్తవం మొన్న కాక నిన్న కడపలో బాలికపై కిరోసిన్ పోసి నిప్పంటించి చంపిన సంఘటన ఉత్తర భారతదేశంలో జరుగుతున్న అనేక సంఘటనలు మన కళ్ళ ముందు కదులుతున్నా వీటికి పరిష్కార మార్గాలు ప్రభుత్వాలు పాలకూర దగ్గర లేవనే చెప్పాలని బాధితుల తల్లి వాపోయింది. ఎందుకంటే స్త్రీలపై హింస రోజుకు పెరుగుతుందని వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలకి పోలీసులకు ఉందన్నారు. ఈ నేరానికి పాల్పడ్డ ఆ ముగ్గురు పైన పోలీసులు వెంటనే చర్యలు తీసుకోవాలని సాక్షాలతో కోర్టు ముందు పెట్టాలని వాళ్లకు శిక్ష పడేలాగా వ్యవహరించాలని పౌర హక్కుల సంఘం డిమాండ్ చేస్తుంది. ఈ నిజనిర్ధారణలో పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తిరి ధానేష్, సభ్యులు తెప్పల ఢిల్లీ రావు, పోతనపల్లి వైకుంఠ రావు, మద్దిల పోలా రావు, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం జిల్లా అధ్యక్షులు సాలన వీరాస్వామి, జిల్లా కమిటీ సభ్యులు డి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్తు

**- మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ ఎంవి పద్మావతి**
**- అట్టహాసంగా ప్రారంభమైన సెపక్ తక్ర రాష్ట్రస్థాయి పోటీలు**
**- రాష్ట్ర నలుమూలల నుంచి హాజరైన క్రీడాకారులు**
**- జిల్లాలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న సెపక్ తక్ర రాష్ట్రస్థాయి పోటీలు**
**- ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేసిన సెపక్ తక్రా అసోసియేషన్ ప్రతినిధులు**
**- జిల్లా క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన అసోసియేషన్ అధ్యక్షులు ఎమ్మెస్సార్**

శ్రీకాకుళం, అక్టోబర్ 22 (వార్త): క్రీడాకారులకు క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, పట్టుదల అక్రమశిక్షణతో పథకాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ ఎంవి పద్మావతి అన్నారు. నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ మైదానంలో ఆంధ్రప్రదేశ్ 34వ సీనియర్ ఇంటర్ రాష్ట్ర స్థాయి సెపక్ తక్రా రాష్ట్రస్థాయి పోటీలను చైర్ పర్సన్ పద్మావతి క్రీడాజ్యోతి వెలిగించి క్రీడా పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మునిసిపల్ మాజీ చైర్ పర్సన్ ఎంవి పద్మావతి మాట్లాడుతూ జిల్లాలోనే మొట్టమొదటిసారిగా రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతుండడం జిల్లాకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా చాలా అవసరమని అభిప్రాయపడ్డారు. స్పోర్ట్స్ కోటలో క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు ప్రస్తుత రోజుల్లో పుష్కలంగా లభిస్తున్నాయని అన్నారు. అంతకు ముందు జరిగిన మార్చ్ ఫాస్ట్ గా విశేషంగా ఆకట్టుకుంది. శ్రీకాకుళం త్రివారణ ప్రతాక రంగుల జండాలతో శ్రీకాకుళం పి ఎన్ కాలనీలోని న్యూ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు చేసిన మార్చ్ ఫాస్ట్ ఆహుతిలను ఆకర్షించింది. జాతీయ జెండాను, రాష్ట్రస్థాయి సపక్ తక్రా పతాకాన్ని ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. ఈ పోటీలో రాష్ట్ర నలుమూల నుంచి 15 జిల్లాల క్రీడా జట్లు హాజరై క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించాయి. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాసులు, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వి స్వరూప్, ప్రధాన కార్యదర్శి జి అర్జునరావు రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్విడి మురళి, మానస శ్రీనివాస్, బి శ్రీనివాస్ రెడ్డి, న్యూ సెంట్రల్ స్కూల్ డైరెక్టర్ పి శ్రీకాంత్, ఒలంపిక్




అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సాంబమూర్తి, సలహాదారు పి సుందరరావు మాస్టారు, ఎం డి కాసింఖాన్, కళావతి, బాలమురళి, వేణుగోపాల్, వివిధ జిల్లాల కార్యదర్శులు, రిఫరీలు, టెక్నికల్ అఫీషియల్స్, సీనియర్ క్రీడాకారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తులు పంపిణీ

మంగళవారం ఉదయం శ్రీకాకుళం జిల్లా సెపక్ తక్రా అసోసియేషన్ చైర్మన్ ఎమ్మెస్సార్ కృష్ణమూర్తి జిల్లా క్రీడాకారులకు ఏకరూప క్రీడా దుస్తులను అందజేశారు. రాష్ట్ర పోటీల్లో జిల్లాను విజయపథంలో నిలపాలని ఆకాంక్షించారు. జిల్లా పురుషులు, మహిళల జట్లు సమిష్టిగా రాణించి జిల్లా కీర్తిని చాటాలని తెలిపారు.

# విద్యార్థులు మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు

**- ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ హరికృష్ణ**

శ్రీకాకుళం, అక్టోబర్ 22 (వార్త): విద్యార్థులు మాదక ద్రవ్యాల బారినపడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని ఒకటో పట్టణ ఎస్సై హరికృష్ణ విద్యార్థులకు సూచించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం చైతన్య కళాశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్లలో పోలీసుల విధులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సైలు హరికృష్ణ, కృష్ణారావులు మాట్లాడుతూ పోలీసులు ఉపయోగిస్తున్న టెక్నాలజీ గురించి, రిసెప్షన్, లాకప్ రూమ్ స్టేషన్ రైటర్, జీరో ఎఫ్ ఆర్, రికార్డుల నిర్వహణ, టెలికాన్ఫరెన్స్, ఆన్ లైన్ ఎఫ్ఐఆర్, పార్టు మ్యాప్, పిస్టల్, ఇతర ఆయుధాల గురించి వివరించారు. సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాలు గురించి మైనర్ డ్రైవింగ్ చేయవద్దని మోటార్ వాహనాల చట్టాలు వివిధ రకాల బందోబస్తు గురించి, పోగొట్టుకున్న ఫోన్ సిఇఐఆర్ అప్లికేషన్ ద్వారా దొరికే విధానం వివిధ రకాల గురించి విద్యార్థులకు వివరించారు. పోలీస్ డాగ్ రాణిని తెచ్చి గంజాయిని కలిగి ఉంటే ఏ విధంగా ఈ ట్రైనీ డాగ్ పసిగడుతుందో విద్యార్థులకు చేయించి చూపించారు. విద్యార్థులు యూనిఫాం లేని రక్షకభట్లుగా పని చేయాలని మీ పరిసరాల్లో జరిగే అసాంగా కార్యక్రమాల గురించి పోలీసులకు సమాచారం అందజేయాలని కోరారు. మీ వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, మీకు రక్షణ కూడా కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైతన్య జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రౌతు శ్రీనివాసరావు, జూనియర్ లెక్చరర్లు చినరాజు, నీలిమతో పాటు ఏఎస్ఐ రాంబాబు, రైటర్ బొమ్మాళి రవికుమార్, అప్పలనాయుడు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



# శ్రీముఖలింగంలో రేపు హుండీల లెక్కింపు



జలుమూరు అక్టోబర్ 22(వార్త): దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీముఖలింగ శ్రీముఖలింగేశ్వం స్వామి ధర్మ హుండీలను ఈనెల 24న లెక్కిస్తున్నట్లు ఈవో ప్రభాకరరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. దేవదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తలు, అర్చకుల సమక్షంలో ధర్మ హుండీలు లెక్కింపు జరుగుతుందన్నారు. లెక్కింపు అనంతరం హుండీల ఆదాయాన్ని వెల్లడిస్తామని తెలిపారు.



**నరసన్నపేట, అక్టోబర్ 22(వార్త):** భూసమస్యలు ఏవైనా ఉంటే రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సూచించారు. మంగళవారం ఆయన యారబాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. భూరీ-సర్వే జరిగిన గ్రామాల్లో తప్పుగా నమోదు కాబడిన వాటిని సరి చేయడానికి ప్రభుత్వం ఈ సదస్సులు నిర్వహిస్తోందన్నారు. భూ విస్తీర్ణ పరంగా తేడాలో ఉన్నచో వాటికి సంబంధించిన వాటిని సరైన ఆధారాలతో దరఖాస్తు చేసుకుంటే పరిష్కారం అవుతాయని, రీసర్వేలో తప్పుగా నమోదు చేసిన పేర్లను కూడా సరి చేస్తారని సూచించారు.

రీసర్వేలో ఒకే రెవెన్యూ గ్రామానికి చెందిన ఒకే వ్యక్తికి ఒకే ఖాతా కంటే ఎక్కువ ఖాతాలు ఇచ్చిన వాటిని ఒకే ఖాతాగా మార్చుతామ న్నారు, పట్టాదారుడు ఎవరైనా మర ణిస్తే, వారి భూమిని వారసులకు సరైన ఆధారాలతో మార్పు చేస్తారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్, అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**పాతపట్నం, అక్టోబర్ 22(వార్త):** భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు రైతులకు సూచించారు.

పాతపట్నం మండలం అత్తిసూరి కవిటి గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ల్యాండ్ టైటిలింగ్ జరిగిన మోసాలను రైతులకు వివరించారు. పట్టాదారు పుస్తకాల్లో తప్పులు ఏమైనా ఉంటే సరి చేసుకోవాలని సూచించారు. గత ప్రభు త్వం పట్టాదారు పుస్తకాలపై ముద్రిం చిన జగన్ ఫొటోలను తొలగించి భూ సర్వేలో జరిగిన తప్పులను సరిచేస్తున్నామన్నారు.

రాజముద్రతో ముద్రించిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు ప్రస్తుత ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వే లోపాల సవరణకే రెవెన్యూ సదస్సులు

**జలుమూరు, అక్టోబర్ 22(వార్త):** గతంలో నిర్వహించిన సమగ్ర భూ సర్వేలో లోటుపాట్లను సవరించేందుకే గ్రామ సభలను నిర్వహిస్తున్నామని తహసీల్దార్ జన్ని రామారావు తెలిపారు. మంగళవారం ఆయన బసివాడ పంచాయతీ ఈదులవలసలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడారు. రీ సర్వేలో జరిగిన మార్పులు చేర్పులు తదితర విషయాలను పరిశీలించి వాటిని సరి చేస్తామని ఆయన స్పష్టంచేశారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



**నరసన్నపేట, అక్టోబర్ 22(వార్త):** ప్రభుత్వం గతంలో చేపట్టిన సమగ్ర సర్వేలో భాగంగా ఎటువంటి మార్పులు-చేర్పులు ఉన్నా వాటిని సరిదిద్దేందుకు ప్రత్యేకంగా గ్రామసభలను నిర్వహిస్తున్నామని తహసీల్దార్ టి.సత్యనారాయణ తెలిపారు.

మంగళవారం ఆయన నరసన్నపేట మండలం యార బాడు పంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. రీ సర్వేపై ఎటువంటి అభ్యంతరాలు ఉన్న సభ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు ఉన్న నెల రోజుల్లో సరిచేస్తామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



**సారవకోట, అక్టోబర్ 22(వార్త):** గ్రామాల్లో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ విజయలక్ష్మి తెలిపారు. మంగళవారం సారవకోట మండలం లోని సవర మాలువ గ్రామంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.





# తుఫాన్‌తో జాగ్రత్త

**వంగర, అక్టోబర్ 22(వార్త):** భారీ తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో వంగర మండలంలోని పంట పొలాలకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు అధికారులు తీసుకోవాలని ఎంపీపీ సురేష్‌ముఖర్జీ కోరారు. మంగళవారం ఆయన మండలంలోని అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వరిపంట దెబ్బ తినకుండా రైతులకు ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకునేటట్లు అవగాహన కల్పించాలని వ్యవసాయాధికారి, సిబ్బందికి తెలిపారు. జిల్లాలో ఇప్పటికే డయేరియాతో పలువురు బాధపడుతున్నారని, గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని వంగర వైద్యాధికారిణి దయానా, పంచాయతీ సెక్రటరీ తదితరులకు ఆదేశించారు. గ్రామాల్లో కాల్వలు వెంటనే శుభ్రం చేయాలని, మురుగు నీరు ఎక్కడా, నిల్వ లేకుండా చూడాలని కోరారు. ప్రజలు రోగాల బారిన పడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలు వేడి నీటిని తాగేలా అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో లోపింటి త్రినాథరావు, వ్యవసాయాధికారి టి.కన్నబాబు, వ్యవసాయ, వైద్య, ఆరోగ్య, పంచాయతీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413